**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేది : 14 అక్టోబర్, 2019.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : పాత గుంటూరు పోలీసు స్టేషన్ ఘనటలో అమాయకులపై పెట్టిన అక్రమ కేసులను తొలగించి, బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ...**

**ఆర్యా!**

2018లో ఒక ముస్లిం మైనర్ బాలికపైన ఒక వ్యక్తి అత్యాచారం చేసిన నేరంలో, ప్రజలు నేరస్తుడిని పట్టుకోవడానికి ప్రయత్నం చేసినప్పుడు అతను సమీపంలో ఉన్న పోలీసుస్టేషనులోకి చొరబడ్డాడు. అది 15.5.2018 సాయంకాల సమయం. సమీపంలో ఉన్న ప్రజలు పెద్దయెత్తున అక్కడ పోగయ్యారు. నేరస్తుడిని తమకు అప్పగించాలని స్టేషన్ ముందు పోలీసుల్ని కోరారు. సర్దుబాటు చేయాల్సిన పోలీసులు ప్రజలమీద బలప్రయోగం వినియోగించడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. అప్పటికే కొద్దిరోజుల ముందు దాచేపల్లి గ్రామంలోను, మరి ఇతర ప్రాంతాలలోను బాలికలపై అత్యాచారాలు, ఆందోళనలు జరిగిన నేపథ్యంలో ప్రజలు ఆగ్రహానికి గురై ఉన్నారు. ఆ మొత్తం ఘటన అప్పటికప్పుడు స్పాంటేనియస్‌గా జరిగింది తప్ప పథకం ప్రకారం జరిగింది కాదు. పోలీసులు లాఠీచార్జి చేయడంతో ప్రతిగా కొందరు రాళ్ళు విసిరారు. పోలీసు సిబ్బందిని హత్య చేయాలనే ఉద్దేశ్యంతో జరిగిందని చిత్రించడం సరిగాదు. అప్పటికప్పుడు జరిగిన దాన్ని స్థానికుల మీద హత్యాచారం నేరం మోపడం అన్యాయం.

పాత గుంటూరు పోలీసు స్టేషన్‌లో నేరస్తుడు ఉన్నట్లు తెలుసుకున్న ప్రజలు స్పందించినదాన్ని హత్యాప్రయత్నంగా చిత్రించి లేని కుట్రను ఉన్నట్లుగా 120 (బి) ఐపిసి సెక్షన్ క్రింద పోలీసు అధికారులు వీరిపై కేసు బనాయించారు. పోలీసు సిబ్బందిని చంపాలనే ఉద్దేశ్యం ఉన్నదనడానికి అక్కడ ఆస్కారమే లేని సందర్భంలో సెక్షన్ 307 ఐపిసిని ఈ కేసులో చేర్చడం ఎంత మాత్రమూ సమర్థనీయం కాదు. అలాగే అనేక సెక్షన్లను 109, 120 (బి), 143, 147, 148, 188, 307, 324, 332, 341, 353, 427, 506, 149 ఐపిసి మరియు ప్రజా ఆస్తుల విధ్వంసక నిరోధక చట్టంలోని మూడు సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేయడం సమర్థనీయం కాదు. ఒక రాజకీయ పలుకుబడిలో ఉన్న వారిని లొంగదీసుకోవడం కోసం ఈ ఘటనను అధికారంలో ఉన్నవారు వినియోగించుకున్నారన్నది వాస్తవం. మొదటి కేసు క్రైమ్ నెం. 132/18లో ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసినప్పుడు సెక్షన్ 307 ఐపిసి (హత్యా ప్రయత్నం)/ సెక్షన్ లేదు. కానీ 5గురు ముస్లింలను అరెస్టు చేసిన తరువాత రిమాండ్ కోర్టులో 307 ఐపిసిని చేర్చారు. ఇది ముమ్మాటికీ రాజకీయంగా ఉద్దేశించిందే. ఈ విధంగా మొత్తం 15 సెక్షన్ల క్రింద కేసులు పెట్టి 5 గురు అమాయక ముస్లింలను అరెస్టుచేసి జైలుకు పంపించారు. ఆ తరువాత మరో ముగ్గురిని కూడా అరెస్టు చేశారు. ఇలా చాలా మందిని 2 నెలలకు పైగా జైలులో కుక్కారు. ముస్లింలకు అతి పవిత్రమైన రంజాన్ మాసంలో అనేక మందిని 2 నెలలకు పైగా జైలులో నిర్బంధించి లొంగదీసుకుని ఎన్నికలకు ఉపయోగించుకోవాలని భావించారు. కనుక ముస్లింలపై పెట్టిన ఆరు కేసులు క్రైమ్ నెంబర్ 132/18, 133/18, 134/18, 135/18, 136/18 కేసులు ఎత్తివేసి బాధితులకు తగిన న్యాయం చేయాలని కోరుతున్నాము.

ప్రస్తుత ముఖ్యమంత్రిగా మీరు కూడా ఈ ఘటన పూర్వాపరాలు తెలుసుకొన్నారు. జరిగిన అన్యాయాన్ని గుర్తించి కేసు తొలగించడానికి విశాఖపట్నం సభలో హామీ ఇచ్చారు. కానీ ఇప్పటికీ ఈ హామీ నెరవేరలేదు. కనుక తమరు పరిశీలించి ఈ కేసు ఎత్తివేయించాలని కోరుతున్నాను.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి